




Truth of News

PRGI Reg No: APTEL/26/A4784

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 37 | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# కలిసే సాగుదాం...

- భారత్, చైనా నేతల పునరుద్ఘాటన
- సరిహద్దుల్లో శాంతి ఉంటేనే అన్నీ : ప్రధాని మోడీ
- సభ్య దేశాల మధ్య సమన్వయం అవసరమన్న జిన్‌పింగ్



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో శనివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ అయ్యారు. గత ఏడాది తియాన్‌జిన్‌లో చివరిసారిగా సమావేశమైన తర్వాత ఇరు దేశాల సంబంధాల్లో నెలకొన్న పురోగతిని ఇరువురు నేతలు స్వాగతించారు. రెండు దేశాలు తమ సంబంధాల్లో వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథాన్ని కలిగివుండాలని పునరుద్ఘాటించారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాల్లో

- మిగతా 2లో..

# కాంగ్రెస్‌కు కాదు.. పదవులకే రాజీనామా

- మాజీ సీఎం హరీశ్ రావత్
- ఉత్తరాఖండ్‌లో పీఏపై ఈడీ దాడుల నేపథ్యంలో ఎక్స్‌లో ప్రకటన



డెహ్రాడూన్ - సూర్య వాస్తవం

ఉత్తరాఖండ్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావత్ 'కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వాని తుడి పదవులకే మాత్రమే రాజీనామా చేస్తు న్నానని, పార్టీ సభ్యత్వానికి కాదని స్పష్టం చేశారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడు తున్న కాంగ్రెస్ పార్టీకి తనవల్ల చెడ్డపేరు రా కూడదనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పా రు. తన రాజీనామా అంశంపై వస్తున్న అ నుమానాలు, అపోహలపై రావత్ శనివారం ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల క్రితమే రావత్ పీఏ ఇంటిపై ఈడీ దాడులు చేసి రూ. 1.28 కోట్ల ఆస్తుల ను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఆయన నుంచి ఈ ప్రకటన

- మిగతా 2లో..



## నేర దర్యాప్తునకు ఆదేశించే అధికారం కోర్టులకే

- యువత నిరసనల హింసపై కమిటీకి ఆ అధికారం లేదు : సుప్రీంకోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

యువత, విద్యార్థుల నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింస ఆరోపణలపై విచారణ జరుపుతున్న హైపవర్డ్ ఎంక్వైరీ కమిటీ (హెచ్‌పీఈసీ) ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని ఆదేశించలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేర దర్యాప్తు చేపట్టాలనీ, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని ఆదేశించే అధికారం న్యాయస్థానాలకే ఉంటుందని తేల్చిచెప్పింది.

- మిగతా 2లో..



## ప్రశ్నపత్రాల లీకేజీని సహించబోం

- కేపీఎస్‌సీపై పోరాటానికి దిగిన సీజేపీ:
- బాధిత అభ్యర్థులకు న్యాయం చేస్తామని హామీ

బెంగళూరు- సూర్య వాస్తవం

"కర్ణాటకలోనే కాదు, యావత్ దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకేజీని ఇకపై సహించబోము," అని 'బొద్దింక జనతా పార్టీ' (సీజేపీ) జాతీయ సహ కన్వీనర్ అశుతోష్ రాంకా గర్జించారు. శుక్రవారం

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# నిర్దేశించే శక్తిగా గ్లోబల్ సౌత్

- సదస్సును ప్రారంభిస్తూ ప్రధాని మోడీ పిలుపు
- బ్రిక్స్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టీకరణ
- గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుకు 10 సూత్రాలు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

గ్లోబల్ సౌత్ దేశాలు 'నియమాలను నిర్దేశించే శక్తిగా మారాలి' అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఇకపై ఈ దేశాలు నియమాలను పాటించే దేశాలుగా కాకుండా వాటిని నిర్దేశించే శక్తిగా, నిర్ణయాక క్రమంలో భాగస్వామిగా మారాలన్నారు. ప్రతి ఒక్క దేశానికీ తన స్వరం వినిపించే అవకాశం వుండాలి, ప్రతి సభ్య దేశానికీ వాటా వుండాలి. మానవాళి అభివృద్ధికి ప్రతి ఒక్కరి ప్రయత్నం, కృషి కీలకమేనని అన్నారు. ఇక్కడ భారత మంటపంలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు-2026ను భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం అధికారికంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మోడీ ప్రారంభోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఇదో చారిత్రక సమావేశం**

అంతర్జాతీయ వేదికపై బ్రిక్స్ ఒక విశిష్టతను సంపాదించుకుందన్నారు. ఈ కూటమి ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఘర్షణలు, సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోడీ ఈ సందర్భంగా ప్రతిపాదించారు. "ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన భారత్‌కు ప్రజలు, వారి సంక్షేమం, మాన వత్వంతో కూడిన విధానాలు, వైఖరే ప్రధానం" అని మోడీ స్పష్టం చేశారు. స్థితిస్థాపకత (ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు), ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత ఈ సదస్సు ప్రధాన లక్ష్యాలని అన్నారు. ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని బ్రిక్స్ సహకారాన్ని ప్రతి ఒక్క సామాన్యుడితో అనుసంధానిం చడానికే తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ దార్శనికత తోనే 30 నగరాల్లో 350కిపైగా సమావేశాలు నిర్వహించామన్నారు. బ్రిక్స్ ఏర్పాటు చేసి ఇప్పటికి రెండు దశాబ్దాలు పూర్తయినందున ఈ ఏడాది ఇది చారిత్రక సమావేశమన్నారు. బ్రిక్స్ సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్

- మిగతా 2లో..



## సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వక భేటీ

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా సమావేశం
- ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగిన భేటీ
- మర్యాదపూర్వకంగానే సమావేశమైన ఇరువురు నేతలు
- పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏపీకి వచ్చిన నడ్డా

అమరావతి- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమరావతికి విచ్చేసిన కేంద్ర మంత్రి నడ్డాను సీఎం చంద్రబాబు తన నివాసానికి ఆహ్వానించారు. సీఎం నివాసానికి చేరుకున్న జేపీ నడ్డాకు చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు

- మిగతా 2లో..



## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- పందిళ్లకు దరఖాస్తు తప్పనిసరి
- మండపాల వివరాలు పోలీసులకు ఇవ్వాలి
- చెరువుల వద్ద క్రేన్ల ఏర్పాట్లు

హైదరాబాద్ - సూర్య వాస్తవం

మహానగరంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే వరకు మున్సిపల్, పోలీసు శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలోని మండలి సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సీఎం అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన

- మిగతా 2లో..

# జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

- విజయవాడ సభలో చంద్రబాబు ప్రకటన
- అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపునివ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం
- రూ.249 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాకులు, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో వైద్య రంగానికి కొత్త ఊపు వచ్చిందన్న చంద్రబాబు
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి




విజయవాడ- సూర్య వాస్తవం

వైద్యారోగ్య రంగంలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జనవరి 1వ తేదీ నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నామని, ఇది వైద్య రంగంలో ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని ప్రకటించారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, తగిన సహకారం అందించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో వైద్యారోగ్య రంగం కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. శనివారం విజయవాడలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

- మిగతా 2లో..

# కలిసే సాగుదాం...

(మొదటిపేజీ తరువాయి)

సాధించిన పురోగతిని స్వాగతించారు. సాంస్కృతిక మార్పిడి, వ్యాపార, వాణిజ్య సంబంధాలను, రెండు దేశాల మధ్య రాకపోకలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇక ఆర్థిక, వాణిజ్య సంబంధాల విషయానికి వస్తే, వ్యవస్థాగత వాణిజ్య అసమతుల్యత, సరఫరా మార్గాల్లో సమస్యలతోపాటు ఒకరి ఆందోళనలను మరొకరు పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత వుందని ఇరువురు నేతలు పేర్కొన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై, సవాళ్లను పరిష్కరించుకోవడంపై ఉభయ పక్షాలు తమ ఉమ్మడి అవగాహనను మరింత విస్తరించుకోవాల్సి వుందని అంగీకరించారు. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

**సరిహద్దుల్లో శాంతి వుంటేనే..**

ద్వైపాక్షిక సంబంధాలు వృద్ధి చెందుతూ ఉండాలంటే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి సుస్థిరతలు కొనసాగడమనేది అత్యవసరమైన ప్రాతిపదిక అని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, పరస్పర ప్రయోజనాలు ఈ మూడు అంశాల ప్రాతిపదికనే ఉభయ పక్షాలు వ్యవహరించాలని తెలిపారు. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, చైనా, భారత్‌లు ఒకరి సామర్థ్యాలు, బలం నుండి మరొకరు నేర్చుకుంటూ ఉమ్మడి అభివృద్ధిని సాధించగలవని అన్నారు. అత్యంత నాణ్యతతో కూడిన బ్రిక్స్ సహకారాన్ని మరింత విస్తరించేందుకు చైనా, భారత్‌లు చేతులు కలపాలని అన్నారు. సమానమైన, సమర్ధవంతమైన బహుళ ధృవ ప్రపంచ వ్యవస్థను రెండు దేశాలు సమర్ధించాలన్నారు. ఈ మేరకు జిన్హువా వార్తా సంస్థ పేర్కొంది.

# కాంగ్రెస్‌కు కాదు.. పదవులకే రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

వెలువడటం విశేషం. తన పీఏపై దాడుల గురించి చెబుతూ.. ద ర్యాప్తు పూర్తయిన తరువాత వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఎన్నికలకు ముందు సీబీ ఐ తన ఇంటి తలుపు తడుతుందని తెలుస న్నారు. ఉత్తరాఖండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అవినీతికి వ్యతిరేకంగా బలంగా పోరాడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకు వ్యతిరేకంగా ఏదైనా సాక్ష్యం ఉంటే సీబీఐకి, పోలీసులకు అప్పగించాలని చెప్పారు. తన పదవీకా లంలో 42వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశానని హరీశ్ రావత్ వివరించారు.

# నేర దర్యాప్తునకు ఆదేశించే అధికారం కోర్టులకే

(మొదటిపేజీ తరువాయి)

అయితే కమిటీ విచారణలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని వివరించింది. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనా సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. హైపవర్డ్ ఎంక్వైరీ కమిటీ ముందు జరుగనున్న విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అంగీకరించింది. కమిటీ పనితీరులో ఏవైనా ఇబ్బందులు, సందేహాలు తలెత్తితే వాటిని తాము పరిష్కరిస్తామని ధర్మాసనం తెలిపింది. హైపవర్డ్ కమిటీ నేరుగా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ముందు జరిగే వ్యవహారాల్లో తనకు సహకరించేందుకు కమిటీ స్వయంగా అమికస్ క్యూరీని లేదా న్యాయవాదిని నియమించుకోవచ్చని కూడా అనుమతించింది. కమిటీ కార్యకలాపాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు, ప్రజల నుంచి సూచనలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపింది. కమిటీని నేరుగా సంప్రదించలేని పరిస్థితుల్లో ఉన్న బలహీన, సున్నితమైన సాక్షుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపింది. ఇందులో భాగంగా ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయడానికి కూడా అనుమతించింది. కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసుల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ హైపవర్డ్ కమిటీ తొలి సమావేశం సెప్టెంబర్ 15న జరగనున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపారు.

# సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వక భేటీ

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సాధారణంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమేనని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. కేంద్రంలో, రాష్ట్రంలో మిత్రపక్ష ప్రభుత్వాలు కొలువుదీరిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల మధ్య ఇలాంటి సమావేశాలు జరగడం సాధారణమే. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు జేపీ నడ్డా ఆయన నివాసానికి వెళ్లారు. అధికారిక కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో జేపీ నడ్డా, చంద్రబాబు కలిసి రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల విలువైన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

# నిర్దేశించే శక్తిగా గ్లోబల్ సౌత్

(మొదటిపేజీ తరువాయి)

దేశాలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యంగా అంతర్జాతీయంగా ఈనాడు మానవాళి ఎదుర్కొంటున్న పలు సమస్యలకు, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్ష ణలకు మనం పరిష్కారం చూపించాల్సి వుందన్నారు.

ప్రతి ఒక్కరి కన్నా ముందుండాలనే లక్ష్యంతోనే, ఆ ఆలోచనా క్రమంతోనే మనం పనిచేయాలన్నారు. మనం వేసే ప్రతి అడుగులోనూ మానవాభివృద్ధే కీలకం కావాలన్నారు. జీవితంలో మనం యువతగా కన్న కలలకు బాధ్యత కూడా తోడయ్యే దశ ఇదని అన్నారు. మానవ జీవితంలో 20 ఏళ్ళ వయస్సు అనేది పరిణితి చెందే దశ, నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. బ్రిక్స్ దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ఇప్పుడు ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. రాబోయే 20ఏళ్ళకు సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు ఏటా మారుతున్నప్పటికీ, దానివల్ల మన అభివృద్ధికి ఆటంకం కలగరాదు, ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుందన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం..**

బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం కూడా మనం మార్గాన్ని సుగమం చేయాలన్నారు. "ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్‌లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావిత మవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్క రణలు చేపట్టాలి." అని మోడీ పేర్కొన్నారు. అంతర్జా తీయ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ అధికారాలు, నాయకత్వ పదవులు, విధాన ప్రాధాన్యతలనేవి ఆర్థిక వాస్తవికతలకు అనుగుణంగా వుండాలని స్పష్టం చేశారు.

# జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఎ తొలుత విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీని వారు సందర్శించి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అదనంగా 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా ప్రజలకు చేరువ కానున్నాయి.

**డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏర్పడిన డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కొనియాడారు. దేశంలో మెడికల్ సీట్లను 51 వేల నుంచి రెట్టింపు చేశారని, కోవిడ్ సమయంలో ప్రపంచానికే వ్యాక్సిన్ అందించి భారత్ సత్తా చాటారని గుర్తుచేశారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు తక్కువ ధరకే మందులు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఫార్మా రంగం దేశానికే తలమానికంగా ఉందని, మెడ్‌టెక్ పార్కు ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

**ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ధ్యేయం**

ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సీఎం సూచించారు. "వంటశాలనే ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా" భావించాలని పిలుపునిచ్చారు. యోగా, ప్రాణాయామం వంటి సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్–1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'హెల్తీ–వెల్తీ–హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నిర్మాణమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు.

**అమరావతి.. భవిష్యత్ టెక్నాలజీ హబ్**

అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అమరావతి గురించి లద్దాఖ్‌లో కూడా చర్చించుకునే పరిస్థితి వచ్చిందని, భవిష్యత్తులో ప్రపంచమంతా అమరావతి వైపు చూస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమ, సోము వీర్రాజు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం ప్రసంగం సందర్భంగా ప్రధాని మోదీ, అమరావతి, సంజీవని ప్రాజెక్టుల గురించి ప్రస్తావించినప్పుడు సభికులు, వైద్య విద్యార్థులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగిశాక సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నడ్డాతో కలిసి వేదికపై నుంచే సెల్ఫీ తీసుకుని సభికులను ఉత్సాహపరిచారు.

# ప్రశ్నపత్రాల లీకేజీని సహించబోం

(మొదటిపేజీ తరువాయి)

బెంగళూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాంకా మాట్లాడుతూ, కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల కుంభకోణానికి వ్యతిరేకంగా త్వరలో భారీ స్థాయిలో నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు. "కేపీఎస్సీ నియామకాల్లో జరిగిన వరుస అవకతవకలను చాలా మంది యువకులు నేరుగా మా దృష్టికి తీసుకువచ్చారు. మేము ప్రస్తుతం ఈ కుంభకోణం గురించి అన్ని వర్గాల నుండి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నాము. పరీక్ష రాసి అన్యాయానికి, మోసానికి గురై, మనోవేదనకు గురైన విద్యార్థులతో మేము నిరంతరం చర్చలు జరుపుతున్నాము," అని రాంకా అన్నారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపేందుకు, న్యాయ పోరాటం గురించి మరియు సీజేపీ తీసుకోబోయే చర్యల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన, బాధితులైన విద్యార్థులకు న్యాయం అందించేందుకు కేపీఎస్సీ కుంభకోణానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించేందుకు సీజేపీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. నియామకాల కుంభకోణంపైనే కాకుండా, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల దయనీయ పరిస్థితిపై కూడా సీజేపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 48,500 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించి, విద్యా నాణ్యతను మెరుగుపరిచేందుకు సీజేపీ సమగ్ర తనిఖీ చేపడతారని రాంకా తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, గాలి, దీపాలు, నాణ్యమైన విద్య వంటి సౌకర్యాలను సమీక్షించడానికి రాబోయే మూడు రోజుల్లో ప్రత్యేక జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని రాంకా తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ...నగరంలో శాంతిభద్రతలు అజమాయషీలో ఉండి, ప్రశాంత వాతావరణం ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేలా నిర్వాహకులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. నిర్వాహకులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసానిచ్చారు. గణేష్ ఉత్సవాల పర్యవేక్షణ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు .దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం గణేష్ పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తోందని వివరించారు . దీనికోసం నిర్వాహకులు సంబంధిత అధికారులకు విధిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎక్కడెక్కడ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారనే ముందస్తు సమాచారాన్ని ఇస్తే పోలీసులకు ట్రాఫిక్ మరియు బందోబస్తు నిర్వహణ సులభమవుతుందని తెలిపారు . అలాగే పందిళ్లకు ఆహ్వానించే అతిథుల వివరాలను కూడా స్థానిక కమిషనరేట్‌కు అందించాలన్నారు. చెరువుల అభివృద్ధి సమయంలోనే గణేష్ నిమజ్జనాలకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలన్నారు .బతుకమ్మ కుంటల మాదిరిగానే నిమజ్జన వేదికల వద్ద క్రేన్ల ఏర్పాటు తదితర ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అహ్మద్ బాషీర్ అజహర్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కమిషనర్లు, హైదరాబాద్ సీపీ, హైడ్రా కమిషనర్‌తో పాటు పలువురుతాజా మాజీ ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై.. హత్య కేసు నమోదు చేయాలి...!



## - తల్లి, బిడ్డ మృతికి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి: షేక్ సైదా

**ఒంగోలు – సూర్య వాస్తవం :** సింగరాయకొండ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి, బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా డిమాండ్ చేశారు. కోచింగ్ సెంటర్‌కు సంబంధించిన ఘటనలో తన బిడ్డ మృతికి న్యాయం చేయాలంటూ గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్న తల్లి మౌలాభి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈ విషాదకర పరిస్థితి ఏర్పడిందని సైదా ఆరోపించారు. బిడ్డ మృతిపై అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే తల్లి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు.

**మైనార్టీ కుటుంబానికి న్యాయం చేయాలి**

ఒక ముస్లిం మైనార్టీ కుటుంబానికి అన్యాయం జరిగిందని ఆరోపణలు వస్తున్నా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించకపోవడం దురదృష్టకరమని సైదా విమర్శించారు. రాజకీయ అండతో నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. కోచింగ్ సెంటర్ నిర్వహణకు సంబంధించి అనుమతులపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారా లేదా అనే అంశాన్ని పరిశీలించాలన్నారు. ప్రభుత్వం సమాధానం చెప్పాలి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సైదా తెలిపారు. ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కూడా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

# సంపాదకీయం




## ప్రైవేటీకరణ వివాదంలో ఇస్రో

ఇస్రో ప్రైవేటీకరణ అంశం చుట్టూ వివాదం రాజుకుంది.ఇస్రో ప్రైవేటీకరణ అంశంపై స్పష్టత ఇవ్వాలంటూ ఆ సంస్థకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు లేఖ రాయడం ఈ అంశంపై చర్చకు దారితీసింది.అయితే, ఈ ప్రైవేటీకరణ అంశం 'నిరాధారమైనది' అని ఇస్రో చెబుతోంది.ఇదే విషయంపై ఇండియన్ నేషనల్ - స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ చైర్మన్ పవన్ కుమార్ గోయెంకా 'ఎక్స్'లో స్పందించారు.'భారత అంతరిక్ష రంగానికి ఇస్రో మూల స్తంభంగా ఉంటుంది" అని ఆయన చెప్పారు.న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) తరఫున ఇస్రో తయారు చేసిన ఎన్నో సాంకేతికతలు వాణిజ్య అవసరాలకు వాడుకునేందుకు స్టార్టప్‌లకు బదిలీ అయ్యాయని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక సమాచారం ప్రకారం తెలుస్తోంది.అయితే, ప్రైవేటు సంస్థల కారణంగా భారత అంతరిక్ష రంగం అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లవుతోందని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ కో-ఫౌండర్ పవన్ కుమార్ చెప్పారు.సెప్టెంబరు 5న జీఎస్ఎల్వీ ద్వారా ఇస్రో జియో ఇమేజింగ్ శాటిలైట్స్‌ను ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించింది.ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత ఇస్రోలోని తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్‌కు బహిరంగ లేఖ రాశాయి.ప్రైవేటీకరణ, భవిష్యత్తులో ఇస్రో పాత్ర తదితర అంశాలను ప్రస్తావిస్తూ లేఖను విడుదల చేశారు ఉద్యోగులు.ఉద్యోగ సంఘాల తరఫున ఇస్రోలోని 5వేల మంది ఉద్యోగులకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం 18,100 మంది ఉద్యోగులలో తమ సంఘాల ప్రతినిధులు 27శాతం మంది ఉన్నారని అందులో ప్రస్తావించారు.అసలు ఈ వివాదానికి ఆగస్టులో ఇన్-స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి.రానున్న రోజుల్లో రాకెట్లు (లాంచ్ వెహికల్స్)ను ఇస్రో స్వయంగా తయారు చేయదు. వాటి తయారీ బాధ్యత ప్రైవేటు సంస్థలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలకే అప్పగిస్తాం. ఇప్పటికే ఎస్ఎస్ఎల్వీ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలోనే తయారువుతోంది.రోజువారీ ప్రయోగాలకు ఉపయోగించే లాంచ్ వెహికల్స్ కాకుండా ప్రత్యేక సందర్భాలు, పరిశోధనలు, ప్రత్యేక కక్ష్యలో ప్రవేశపెట్టే రాకెట్లను తయారు చేసే సాంకేతికతపై ఇస్రో దృష్టి పెడుతుంది. ఆ తర్వాత ఆ టెక్నాలజీని కూడా ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తుంది" అని పవన్ గోయెంకా చెప్పారు.ఇప్పటికే 120 రకాల టెక్నాలజీలను ప్రైవేటు సెక్టార్‌కు బదిలీ చేశామని చెప్పారు పవన్ గోయెంకా.ఈ వ్యాఖ్యలు భారత అంతరిక్ష రంగంలో పెద్దఎత్తున చర్చకు దారి తీశాయి ఇస్రోను ప్రైవేటీకరిస్తారని లేదా దాని పాత్రను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే ఊహాగానాలు, తప్పుదోవ పట్టించే సమాచారం ప్రచారం జరుగుతోంది. ఇది పూర్తిగా తప్పు, నిరాధారం" అని ఇస్రో చెప్పింది.అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచడమంటే ఇస్రో పాత్రను తగ్గించడం కాదని సంస్థ స్పష్టం చేసింది."భారత అంతరిక్ష రంగానికి నెక్స్ట్ జనరేషన్ సాంకేతికతల వృద్ధిపై ఇస్రోకు వీలు కల్పించాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం" అని చెప్పింది.అంతరిక్ష రంగంలో భారత్ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రైవేటు రంగం కీలకమని స్కైరూట్ ఏరోస్పేస్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన చెప్పారు.భారత తొలి ప్రైవేటు ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్ -1'ను స్కైరూట్ ఏరోస్పేస్ ఇటీవలే విజయవంతంగా ప్రయోగించింది."ఇస్రో, ప్రైవేటు స్పేస్ సెక్టార్‌లను కలిపే చూడాలి. అందులో ఇస్రో కీలకమైనది. ప్రైవేటు సెక్టార్ కంపెనీలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ఈ రెండూ కలిస్తేనే భారత అంతరిక్ష రంగం ముందుకు సాగుతుంది" అని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం 2023లో 'ఇండియన్ స్పేస్ పాలసీ' తీసుకువచ్చింది. 2024 ఫిబ్రవరిలో స్పేస్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.ఆ తర్వాత అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు పెద్దఎత్తున వచ్చాయి. ప్రైవేటు కంపెనీల నియంత్రణ, ప్రోత్సాహకానికి ఇన్-స్పేస్ పనిచేస్తుంది.భారత్‌లో 2033 నాటికి స్పేస్ ఎకానమీ (అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థ) 45 బిలియన్ డాలర్ల (సుమారు 4,248,000 కోట్లు)కు చేరుకుంటుందని అంచనా. ఇందులో 11 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,038,000 కోట్లు )విలువైన ఎగుమతులు ఉంటాయని భారత్ అంచనా వేస్తోంది.ఈ ఏడాది జులై నాటికి భారత్ స్పేస్ ఏకానమీ సుమారు 8.4 బిలియన్ డాలర్లుగా ఉందని పీఐబీ వెల్లడించింది.2014లో ఒకే ఒక్క స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ ఉండగా ఈ ఏడాది మార్చి 31 నాటికి భారత స్టార్టప్‌లలో పెట్టుబడులు 618.5 మిలియన్ యూఎస్ డాలర్లకు (సుమారు రూ. 58,340 కోట్లు) చేరుకున్నాయి.2021-22 లో ఈ పెట్టుబడులు 100.5 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 9,480 కోట్లు) ఉండగా.. ఈ ఏడాది మార్చి నాటికి ఆరు రెట్లు పెరిగాయి.ఈ ఆగస్టు నాటికి భారత్‌లో 440 స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లు రిజిస్టర్ అయినట్లు డీపీఐఐటీ స్టార్టప్ ఇండియా పోర్టల్ లెక్కలు చెబుతున్నాయని పీఐబీ రిపోర్టు చేసింది.ప్రస్తుతం భారత్‌లో ఉన్న స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లలో 18 స్టార్టప్‌లతో పాటు 52 ప్రభుత్వేతర సంస్థలకు కలిపి అంతరిక్ష రంగ కార్యకలాపాలు నిర్వహించేందుకు 113 ఆథరైజేషన్స్ దక్కాయి."ప్రైవేటు సెక్టార్ పురోగతి అనేది భారత అంతరిక్ష రంగానికి 'బూస్ట్' అవుతుంది. వేలాది ఉద్యోగాలు వస్తాయి. గత మూడేళ్లలో 5వేల ఉద్యోగాలు రాగా, బిలియన్ డాలర్ల పెట్టుబడులు ప్రైవేటు స్పేస్ రంగంలోకి వచ్చాయని గణంకాలు స్పష్టం చేస్తున్నాయి" అని బీబీసీతో పవన్ కుమార్ చందన చెప్పారు.ఇస్రో వినియోగిస్తున్న యంత్రాలలో 80శాతం భాగాలు ప్రైవేటు కంపెనీలే తయారు చేస్తున్నాయని చెప్పారు పవన్ కుమార్ చందన.ఎస్-ఎస్ఎల్వీ సాంకేతికతను 2025 సెప్టెంబరు 10న హెచ్ఏఎల్‌కు ఇస్రో, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), ఇన్-స్పేస్ సంయుక్తంగా బదలాయించాయి.ఇవి కాకుండా ఇస్రో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ తయారు చేసిన దాదాపు 83 రకాల సాంకేతికతలను బదిలీ చేసేందుకు వివిధ సంస్థలతో ఇన్-స్పేస్ సమన్వయంతో 118 ఒప్పందాలు చేసుకుంది ఎన్ఎస్ఐఎల్.ఇందులో ఎస్ఎస్ఎల్వీ సాంకేతికత సహా ఇండియన్ మినీ శాటిలైట్-1 బస్, ఇస్రో లేజర్ గైరో (ఐఎల్జీ), ట్రై బ్యాండ్ (ఎస్, ఎక్స్, క) యాంటెన్నా ఫీడ్, సిరామిక్ సెర్వో యాక్సెలెరోమీటర్ వంటి సాంకేతికతలున్నాయి.2022లో అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్, పిక్సెల్ మొదలైన స్టార్ట్ ప్పులకు వివిధ టెక్నాలజీల బదలాయింపు మొదలవగా.. ఇప్పటికీ స్పేస్ రంగంలో స్టార్ట్అప్పులకు టెక్నాలజీ బదలాయింపు కొనసాగుతోంది.రానున్న సంవత్సరాల్లో కమర్షియల్ రాకెట్ల ప్రయోగానికి భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే స్కైరూట్ ఏరో స్పేస్ 2022లో సబ్ ఆర్బిటాల్ రాకెట్, 2026లో ఆర్బిటాల్ రాకెట్లను ప్రయోగించింది.2026-27 ఆర్థిక సంవత్సరంలో రెండు రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇన్-స్పేస్ ప్రకటించింది.అలాగే 2027-28 ఆర్థిక సంవత్సరంలో ఆరు ప్రైవేటు రాకెట్ ప్రయోగాలు చేపట్టాలని అంచనా కాగా, ఆయా ప్రయోగాలకు ఇంకా అనుమతులు రావాల్సి ఉందని ఇన్-స్పేస్ చెబుతోంది.

# విలేకరిపై సీఐ జులుం...

- ఖాకీ తీరుపై జర్నలిస్టుల నిరసన గళం...!
- సీఐ తీరుపై జర్నలిస్టుల ఆగ్రహం
- విలేకరికి అవమానం.. రోడ్డెక్కిన జర్నలిస్టులు
- జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు రాస్తారోకో
- సీఐ జయన్నపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ విశాలాంధ్ర విలేకరి ఎం. నాగరాజుపై దురుసుగా ప్రవర్తించిన పత్తికొండ అర్బన్ సీఐ జయన్నను సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీ రసూల్, డి. రాజా సాహెబ్, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం. సాల్ రంగడు, గౌరవాధ్యక్షులు రంగన్న డిమాండ్ చేశారు.శనివారం జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద రెండో రోజు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన విశాలాంధ్ర విలేకరి నాగరాజుతో సీఐ జయన్న దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలను ఖండించారు. విలేకరిని మెడ పట్టుకుని బయటకు పంపి, దుర్భాషలాడినట్లు పేర్కొంటూ ఆ ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.జర్నలిస్టు పట్ల పోలీసు అధికారి వ్యవహరించిన తీరు సరైనది కాదని, ఈ ఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల విధులకు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం వైఎస్సార్‌సీపీ పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, మాజీ ఎంపీపీ ఎస్. నాగరత్నమ్మ రాస్తారోకోకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీరంగడు, కారుమంచి, తిమ్మయ్య, కారన్న, రవిచంద్ర, రంగారెడ్డి, సురేంద్ర, శివశంకర్, బనగాని శ్రీనివాసులు, ఎంపీపీ దాసు, రాముడు, బురజల పులికొండ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులు ఓబులేసు, టీవీ9 మధు, జాఫర్, రాముడు, ఈశ్వర్, మల్లికార్జున, పకీరప్ప, లక్ష్మీ నారాయణ, హనుమంతు, షఫీ, సుధాకర్, వెంకటేశ్వర్లు, రాజగుప్త, మంజునాథ్, గౌస్, హేమంత్, జగదీష్, శ్రీకాంత్, గోపాలకృష్ణ, స్వామి, జనార్ధన్, కాశీవిశ్వనాథ్, శేషావలి, రాజగోపాల్, నజీర్, భీమేష్ తదితర ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి

### ప్రజల పక్షాన పోరాటమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి నక్కి శ్రీకాంత్




**డోన్ -సూర్య వాస్తవం:** పేద బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకై, రైతు, కార్మిక వర్గాల హక్కుల సాధనకై, మతోన్మాద, కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి ప్రతి కార్యకర్త ఇచ్చే ఘనమైన నివాళి అని సీపీఎం పార్టీ డోన్ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి, నాగమద్దయ్య వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి, నాగమద్దయ్య, పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, షమీమ్ బేగం మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప రాజకీయ ఆర్థికవేత్త, మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతవేత్త కామ్రేడ్ సీతారాం ఏచూరిని కోల్పోవడం భారత రాజకీయాలకు తీరని నష్టమని అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీయేతర పార్టీలను ఐక్యం చేయడంలో, ఇండియా కూటమి ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్న మతోన్మాద ఎజెండాకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడారని, దేశంలో కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు. 1970వ దశకంలో విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన క్రమంగా విద్యార్థి, యువజన ఉద్యమాలకు జాతీయస్థాయిలో నాయకత్వం వహించారని తెలిపారు. 1983లో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కార్యాలయం ముందు విద్యార్థుల సమస్యలపై ధర్నా నిర్వహించి తన పోరాట పటిమను చాటుకున్నారని గుర్తుచేశారు. చిన్న వయస్సులోనే సీపీఎం కేంద్ర కమిటీలోకి ఎదిగిన ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సనాతన ధర్మం, ఆచార సంప్రదాయాలను పాటించే బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా నిలిచి, పేదలు, వ్యవసాయ కార్మికులు, కష్టజీవులు, కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. సుమారు ఐదు దశాబ్దాల పాటు వెనుదిరగకుండా దేశ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు గొప్ప ఆదర్శమన్నారు. నిక్కచ్చిగా మాట్లాడే తీరు, వెన్నుచూపని ధైర్యం ఆయనను దేశ రాజకీయాల్లో ఒక శక్తివంతమైన నాయకుడిగా నిలబెట్టాయని పేర్కొన్నారు.తెలుగు, ఇంగ్లీష్, మలయాళం, బెంగాలీ తదితర భాషల్లో ఆయనకు ఉన్న ప్రావీణ్యం, ప్రపంచ రాజకీయాలపై ఉన్న లోతైన అవగాహన ఆయనను విశిష్టమైన రాజకీయ నాయకుడిగా నిలబెట్టాయని అన్నారు. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలపై కూడా ఆయనకు లోతైన అవగాహన ఉండేదని పేర్కొన్నారు. భారత పార్లమెంటులో రాజ్యసభ సభ్యునిగా రెండు పర్యాయాలు పనిచేసిన సీతారాం ఏచూరి, ప్రజా సమస్యలను పార్లమెంటులో బలంగా వినిపించారని అన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, మతోన్మాదానికి వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు తదితర అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన పార్లమెంటులో గళమెత్తారని గుర్తుచేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, రాజకీయవేత్తగా మాత్రమే కాకుండా, పాలక ప్రభుత్వాల విధానాలను విశ్లేషిస్తూ అనేక పుస్తకాలు రచించిన గొప్ప రచయితగా కూడా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై ఆయనకు ఉన్న లోతైన పరిజ్ఞానం, విశ్లేషణా సామర్థ్యం దేశ రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాయని పేర్కొన్నారు. సీపీఎం నిర్మాణంలో అందరినీ కలుపుకొని ఐక్యంగా పార్టీని బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరిగే ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంతో పాటు, వాటి విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించి ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.

2004లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వానికి కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం వంటి ప్రజా ప్రయోజనకరమైన చట్టాల సాధనలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

దేశం ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణ కోసం కీలక దశలో ఉన్న సమయంలో సీతారాం ఏచూరి లేకపోవడం సీపీఎం పార్టీకి మాత్రమే కాకుండా, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే తరాలను తయారు చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని నాయకులు అన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం, కార్మికులు, రైతులు, కష్టజీవుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నక్కి హరి, మదన గోపాల్, బీబీ, నాగేశ్వరరావు, షబానా, సూర్య పద్మావతి, లక్ష్మీదేవి, సులోచన, మాధవి, నాగేంద్ర, అశోక్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన బీజేపీ నాయకులు

**ప్యాపిలి -సూర్య వాస్తవం:**

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని బనగానపల్లెలో ఎంపీని ప్యాపిలి మండలాధ్యక్షుడు దామోదర్ నాయుడు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ప్యాపిలి మండల బీజేపీ అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కె.సి. మద్దిలేటి, బోయిన్ చెరువుపల్లి కిష్టయ్య తదితరులు కలిశారు ఎంపీ బైరెడ్డి శబరి ప్యాపిలి మండల సమస్య ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని బిజెపి నాయకులకు తెలియజేశారు.



# టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండ...!

### ఇంటికి స్వయంగా వెళ్లి రూ.5.03 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే
### పిల్లల చదువులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తామని భరోసా - రాము



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆలకుంట రాము కుటుంబానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. నగరంలోని 41వ డివిజన్ యువజన కాలనీకి చెందిన రాము తీవ్ర అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేయించారు. అయితే చికిత్స పొందుతూ రాము మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5.03 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. చెక్కును స్వయంగా రాము ఇంటికి తీసుకెళ్లి ఆయన సతీమణి సంగమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా సంగమ్మతో పాటు పిల్లలను ఎమ్మెల్యే పరామర్శించారు. రాము మృతి చెందడం బాధాకరమని, పార్టీ కోసం ఆయన ఎంతో కష్టపడి పనిచేశారని గుర్తు చేసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రస్తుతం కొంత ఆర్థిక భరోసా కల్పించామని, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. రాము పిల్లల చదువుల గురించి ఎమ్మెల్యే ఆరా తీయగా, వారు ధర్మవరంలో చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పిల్లల విద్యకు సంబంధించి ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ నారా భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లి, ట్రస్ట్ ద్వారా చదివించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని, అధైర్యపడవద్దని సంగమ్మకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భరోసా ఇచ్చారు.

# ప్రతి ఇంటా మట్టి వినాయకుడినే పూజించాలి

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్...!
- 25వ డివిజన్‌లో ఇంటింటికీ మట్టి విగ్రహాలు, పండ్ల మొక్కల పంపిణీ
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి వనరులకు తీవ్ర నష్టం
- మట్టి విగ్రహాల పంపిణీపై శివను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ఆధ్వర్యంలో అనంతపురం 25వ డివిజన్ హౌసింగ్ బోర్డులో మట్టి వినాయక విగ్రహాలు, పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి మట్టి వినాయక విగ్రహంతో పాటు పండ్ల మొక్కను అందజేశారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి ప్రతి ఇంటా, ప్రతి వాడలో ఘనంగా జరుపుకునే పండుగ అన్నారు. ఆకర్షణీయంగా ఉంటాయని కొందరు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగిస్తున్నారని, వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. మన సంప్రదాయాన్ని పాటిస్తూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బొమ్మినేని శివ 4 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో బెస్త సంఘం అధ్యక్షుడు చేపల హరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితా విడుదల...!

- ఉమ్మడి జిల్లాలో 63 జెడ్పీటీసీ, 847 ఎంపీటీసీ స్థానాలు
- అనంతపురం జిల్లాలో 13.52 లక్షల మంది ఓటర్లు
- శ్రీ సత్యసాయి జిల్లాలో 12.65 లక్షల మంది ఓటర్లు



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడింది. అనంతపురంలోని ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి శుక్రవారం ఫొటో ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 63 మండలాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను ప్రకటించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 63 జెడ్పీటీసీ స్థానాలతో పాటు 847 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈఓ తెలిపారు. గతంలో 841 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, కొత్తగా కొన్ని స్థానాలు పెరగడంతో ఈ సంఖ్య 847కు చేరింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 25,18,110 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

**అనంతపురం జిల్లాలో 31 జెడ్పీటీసీ స్థానాలు**

విభజిత జిల్లాలను ప్రామాణికంగా తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతపురం జిల్లాలో 31 జెడ్పీటీసీ స్థానాలతో పాటు 450 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గతంలో 444 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, కొత్తగా ఆరు స్థానాలు చేరడంతో సంఖ్య 450కి పెరిగింది. జిల్లాలో మొత్తం 13,52,193 మంది ఓటర్లు ఉండగా, వారిలో 6,78,835 మంది మహిళలు, 6,73,233 మంది పురుషులు, 125 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు.

**శ్రీ సత్యసాయి జిల్లాలో 32 జెడ్పీటీసీ స్థానాలు**

శ్రీ సత్యసాయి జిల్లాలో 32 జెడ్పీటీసీ స్థానాలతో పాటు 397 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 12,65,917 మంది ఓటర్లు ఉన్నట్లు సీఈఓ వివరించారు. వీరిలో 5,99,112 మంది మహిళలు, 5,66,776 మంది పురుషులు, 29 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. ఫొటో ఓటర్ల జాబితాను జిల్లా పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులో ప్రదర్శనకు ఉంచారు. మండలాల వారీగా ఓటర్ల జాబితాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**మూడంచెల విధానంలో ఎన్నికలు?**

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలను మూడంచెల విధానంలో నిర్వహించే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే గ్రామస్థాయిలో సర్పంచ్, మండల స్థాయిలో ఎంపీపీ, జిల్లా స్థాయిలో జెడ్పీ ఛైర్మన్‌లను ప్రజలు నేరుగా ఎన్నుకునే అవకాశం ఉంటుంది. గతంలో అమలైన విధానంలో ఎంపీపీని ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీ ఛైర్మన్‌ను జెడ్పీటీసీ సభ్యులు ఎన్నుకునేవారు. కొత్త విధానంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉంటుంది.

## స్వర్గీయ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...!

- పుష్పాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి
- భాస్కర్ రెడ్డి సేవలను స్మరించుకున్న కుటుంబ సభ్యులు, నాయకులు



**అనంతపురం - సూర్య వాస్తవం :** స్వర్గీయ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా తోపుదుర్తి గ్రామంలోని ఘాట్ వద్ద శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భాస్కర్ రెడ్డి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ప్రత్యేకంగా నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వెంట కొద్దిసేపు గడిపారు. భాస్కర్ రెడ్డి జ్ఞాపకాలు చిరస్మరణీయమని, ఆయన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని నాయకులు తెలిపారు.

## వైభవంగా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ...!

- ఆళ్లగడ్డ రాము సేవా కార్యక్రమాలు అభినందనీయం
- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు : డీఆర్వో ఎ. మాలోల





**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఎ. మాలోల పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం సేవకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆళ్లగడ్డ రాము నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మట్టి వినాయకుల పంపిణీ చేపట్టడం మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ కమిటీకి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ.. ఎన్నో పనులు ఉన్నప్పటికీ సమయం కేటాయించి కార్యక్రమానికి హాజరై మట్టి వినాయకులను పంపిణీ చేసిన డీఆర్వో ఎ. మాలోలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మట్టి వినాయకులను పూజించి పర్యా వరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, మహేంద్ర, అనిల్, ప్రసాద్, ప్రకాష్, శివ, ముఖేష్, సాయి, నాగరాజు, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్ఎం కార్యాలయంలో రైల్వే సమస్యలపై చర్చ

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ...! - పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డీఆర్ఎంను కోరిన ఎంపీ

**అనంతపురం - సూర్య వాస్తవం :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే సమస్యల పరిష్కారంపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాతో చర్చించారు. శనివారం గుంతకల్లు పట్టణంలోని డీఆర్ఎం కార్యాలయంలో ఆయనను ఎంపీ మర్యాద పూర్వకంగా కలిశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రికి వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని ఎంపీ డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.



# పుట్టపర్తి వేదికగా 16వ జాతీయ వినియోగదారుల సదస్సు...!

- వినియోగదారుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం
- ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు ప్రకటనలు, డిజిటల్ చెల్లింపులపై చర్చ
- పది రాష్ట్రాల నుంచి ప్రతినిధుల హాజరు
- ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపు : క్యాప్కో చైర్మన్ జి సురేష్ కుమార్




**అనంతపురం - సూర్య వాస్తవం :** వినియోగదారుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. పుట్టపర్తిలోని సాయి ఆరామం సమావేశ మందిరంలో శనివారం 16వ జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు, మహాసభలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య, వినియోగదారుల సమన్వయ మండలి, న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహకారంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువుల ప్రత్యక్ష కొనుగోలు నుంచి అంతర్జాల సేవల వరకు వినియోగదారులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

సభాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య, వినియోగదారుల సమన్వయ మండలి చైర్మన్ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి వేదికగా జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం ఆనందంగా ఉందన్నారు. సదస్సులో వినియోగదారుల సమన్వయ మండలి జాతీయ చైర్మన్ అభిషేక్ శ్రీవాస్తవ, భారతీయ ప్రమాణాల సంస్థ డైరెక్టర్ ప్రేమ సంజని పట్నాల, ప్రొఫెసర్ అనిల్ జవహరి, సమాఖ్య గౌరవ చైర్మన్ నాగేశ్వరరావు, మండలి వ్యవస్థాపకులు ఎం. కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ షాజీ, హైకోర్టు న్యాయవాది సునీల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**ముప్పై ఐదేళ్ల ప్రస్థానంపై ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరణ**

వినియోగదారుల సమన్వయ మండలి ఆవిర్భవించి ముప్పై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అతిథులు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో అంతర్జాల విధానాలు, ఆన్‌లైన్ న్యాయ ప్రక్రియలు కీలకంగా మారుతున్నాయని వక్తలు పేర్కొన్నారు.

**ఆధునిక సవాళ్లపై చర్చ**

అంతర్జాల వాణిజ్యం, ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు ప్రకటనలు, వ్యక్తిగత సమాచార రక్షణ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవలు వంటి ఆధునిక సవాళ్లపై సదస్సులో చర్చించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో వినియోగదారుల అవగాహన పెంపు, ఆహార-ఆరోగ్య భద్రత, యువతను వినియోగదారుల ఉద్యమంలో భాగస్వాములను చేయడం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సులభతరం చేయడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారు. పది రాష్ట్రాల నుంచి వినియోగదారుల సమన్వయ మండలి ప్రతినిధులు హాజరై జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.





# గుంతకల్లు ఆసుపత్రిలో...
# ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ ప్రారంభం...!

- స్థానికంగానే వివిధ వైద్య పరీక్షలకు అవకాశం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వైద్య సేవల విస్తరణ
- ఆరోగ్య మౌలిక వసతుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం - సూర్య వాస్తవం :** గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ (ఐపీహెచ్ఎల్)ను శనివారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-ఏబీహెచ్ఐఎం) కింద ఏర్పాటు చేసిన ఈ ప్రయోగశాలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సమక్షంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు శాసనసభ్యుడు గుమ్మనూరు జయరామ్‌తో కలిసి పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐపీహెచ్ఎల్ అందుబాటులోకి రావడం గుంతకల్లు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలను స్థానికంగానే నిర్వహించుకునే అవకాశం కలగడంతో వ్యాధులను సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించేందుకు వీలవుతుందని తెలిపారు. ముఖ్యమైన వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఈ సౌకర్యం మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంతకల్లు నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా. ఈ. వెంకటరావు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఆర్. అజేంద్రరావు, ఆర్ఎంఓ డా. జయవర్ధన్ రెడ్డి, వైద్యులు, సీనియర్ రెసిడెంట్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో
# పొగాకు విక్రయాలపై తనిఖీలు...!

- ఈగల్ టీమ్, రెండవ పట్టణ పోలీసుల సంయుక్త తనిఖీలు
- ఏడు దుకాణాలు తనిఖీ.. ఐదింటిలో నిబంధనల ఉల్లంఘనలు



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి. జగదీశ్ ఆదేశాల మేరకు అనంతపురం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చైతన్య టెక్నో స్కూల్, నెహ్రూ స్కూల్, అరవింద్‌నగర్‌లోని శ్రీకృష్ణదేవరాయ హైస్కూల్ పరిసరాల్లో ఈగల్ టీమ్, రెండవ పట్టణ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. పాఠశాలలకు 500 మీటర్ల పరిధిలోని బడ్డీ కొట్లు, కిరాణా దుకాణాల్లో సీఓటీపీఏ చట్టం--2003 నిబంధనల మేరకు పొగాకు ఉత్పత్తులు, ఇతర నిషేధిత పదార్థాల విక్రయాలపై తనిఖీలు చేశారు. మొత్తం ఏడు దుకాణాలను తనిఖీ చేయగా ఐదు దుకాణాల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు. ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం రూ. 2,200 జరిమానా విధించారు. మిగిలిన దుకాణదారులకు పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై అమల్లో ఉన్న నిబంధనలను వివరించి, భవిష్యత్తులో ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య, ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, ఈగల్ సెల్ అనంతపురం ఎస్ఐ బి. హనుమంతు, సిబ్బంది అమర్నాథ్ రెడ్డి, నల్లపరెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా మట్టి వినాయకుడినే పూజిస్తాం

- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- వినాయకుడి విగ్రహాలకు రూ.25000 వితరణ



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి పట్టణ పరిధిలోని వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని, ప్రతి ఇంట వీధుల్లోని మండపాలలో మట్టివినాయకుడి విగ్రహాలు ఉంచి, ఘనంగా పూజలు నిర్వహించి పండుగ జరుపుకుందామని టిడిపి సీనియర్ నాయకులు 7వ మాజీ కౌన్సిలర్ వైయు. రామాంజ నేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ ఫారెస్ట్ విగ్ర హాలు చూడడానికి ఆకర్షణీయంగా ఉంటాయని,కొందరు వినియోగిస్తున్నారని, వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు, సంపద కలుషితమై పర్యావరణానికి హాణీ కలుగుతుందని తెలిపారు. మన సంప్రదాయాన్ని పాటిస్తూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలకి వినా యకుడు విగ్రహాలను వితరణగా సంతమార్కెట్ వరసిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ వారికి 10,116 రూపాయలు, గుప్తా కాలనీలోని దత్తగణేష్ ఫ్రెండ్ సర్కిల్ వినాయకుడి విగ్రహానికి 10,116, మడికట్ల ఆంజనేయస్వామి శివగణేష్ ఫ్రెండ్ సర్కిల్ తిరుమల బృందం వారి భజన పోటీల బహుమతులకు 5,116 రూపాయలు వితరణగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థి అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలి...!

- తల్లి మౌలాబి మృతి బాధాకరం.. విద్యాశాఖ మంత్రి వెంటనే స్పందించాలి
- కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి: బీసీ సురేష్ యాదవ్



**అనంతపురం - సూర్య వాస్తవం :** సింగ రాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో పాఠశాల విద్యార్థి సయ్యద్ తౌసిక్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. విద్యార్థి మృతిపై న్యాయం కోసం పోరాడుతున్న అతని తల్లి మౌలాబి మృతి చెందడం తీవ్రంగా బాధాకరమని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రతకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థి మృతి, అనంతరం చోటు చేసుకున్న పరిణామాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా లేదా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సురేష్ యాదవ్ కోరారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, నిబంధనల అమలు, నిర్వహణ తీరుపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ వద్దు.. భవిష్యత్తు ముద్దు!

- మత్తు మాయలో పడొద్దు.. భవిష్యత్తును పాడుచేసుకోవద్దు !
- గంజాయి, డ్రగ్స్‌కు నో చెప్పండి.. జీవితాన్ని గెలుచుకోండి!
- శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వ పాఠశాలలో ఈగల్ టీమ్ అవగాహన సదస్సు...!




**అనంతపురం విద్య - సూర్య వాస్తవం :** శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఈగల్ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణా తీవ్రమైన నేరాలని, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని విద్యార్థులకు వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో నడుచుకోవాలని, మంచి ప్రవర్తనతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న వస్తువులను సకాలంలో గుర్తించిన తిరుపతి పోలీసులు

- మొబైల్ లోకేషన్ ఆధారంగా వేగవంతమైన పోలీసుల స్పందన.
- బస్సును మార్గమధ్యంలో ఆపి తనిఖీ--రెండు బ్యాగులు,3 మొబైల్ ఫోన్లు,గుర్తింపు.
- రైల్వే కోడూరు పోలీసుల సమన్వయం.



**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు ప్రజలకు అత్యవసర సమయాల్లో వేగవంతమైన సేవలు అందించే క్రమంలో తిరుపతి పోలీసులు సమర్థవంతంగా స్పందించారు.తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో పులివెందుల వెళ్లేందుకు బస్సు ఎక్కే సమయంలో ఒక ప్రయాణికుడు రెండు బ్యాగులు,మూడు మొబైల్ ఫోన్లు,ఒక బ్యాటరీ బ్యాకప్ పోగొట్టుకున్నట్లు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే సీసీఎస్ పోలీసులు స్పందించి, రైల్వే కోడూరు పోలీసులకు సమాచారం అందించారు.మొబైల్ ఫోన్ల లోకేషన్ ఆధారంగా రైల్వే కోడూరు సమీపంలో పులివెందుల వైపు వెళ్తున్న బస్సులను ఆపి తనిఖీ చేయగా,సంబంధిత బస్సులోనే రెండు బ్యాగులు,మూడు మొబైల్ ఫోన్లు, ఒక బ్యాటరీ బ్యాకప్ గుర్తించారు.వాటిని భద్రంగా స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టారు.ప్రజలు విలువైన వస్తువులు పోగొట్టుకున్న సందర్భాల్లో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని,మొబైల్ ఫోన్లు పోయినప్పుడు వీలైనంత త్వరగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసు శాఖ సూచించారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య జననీ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ



**దొరవారిసత్రం– సూర్య వాస్తవం:** శ్రీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరి ంచుకుని సోమవారం నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద శ్రీ వాసవి ఆర్యవైశ్య జనని సొసైటీ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలు వ్రతకల్ప పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య జనని సొసైటీ అధ్యక్షులు, ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్.గూడూరు కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 14 సోమవారం ఉదయం 8 గంటలకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలల విజయశ్రీ చేతుల మీదుగా వినాయక మట్టి ప్రథమలు వ్రతకల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో ప్రజలు వినాయక మట్టి ప్రతిమలనే వినియోగించాలని ఆయన కోరారు. ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు,పట్టణ ప్రజలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఇంటింటికీ వెళ్లి మట్టి వినాయకులపై ప్రజలకు అవగాహన

**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పిలుపునిచ్చారు.సుళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలంలోని పద్మావతి విద్యాలయ సెకండరీ స్కూల్‌కు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు శనివారం మట్టి వినాయకుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ సంజయ్ కుమార్ పాండా ర్యాలీని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు గ్రామంలో పర్యటిస్తూ"మట్టి వినాయకుని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం"అంటూ నినాదాలు చేశారు. రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరిస్తూ,మట్టి వినాయకులను పూజించాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని మట్టి వినాయకులనే పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ అవగాహన కల్పించారు.అలాగే కలువ పత్రాలను అందజేశారు.స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ..మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్,గైడ్ కెప్టెన్ శారద, ఉపాధ్యాయులు రజనీకుమారి, సునంద, స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.






# 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఐపిహెచ్‌ఎల్ ల్యాబ్లు ప్రారంభం

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్





**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 24 క్రిటికల్ కేర్ బ్లాకులు,26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీల్లో నిర్మాణం పూర్తయిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు,12 ఐపిహెచ్‌ఎల్ ల్యాబ్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డా మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ ద్వారా రాష్ట్రానికి మంజూరైన రూ 1,272 కోట్లతో అత్యవసర వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాము.ఇప్పటికే 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి తీసుకురాగా, డిసెంబర్ నాటికి మరో 775 బెడ్లను అందుబాటులోకి తీసుకువచ్చి మొత్తం 1,275 క్రిటికల్ కేర్ బెడ్లను అందుబాటులోకి తీసుకురానున్నాము.మిగిలిన 14 ఐపిహెచ్‌ఎల్ ల్యాబ్‌లను కూడా డిసెంబర్ నాటికి పూర్తి చేసి, గ్రామీణ స్థాయి నుంచి అత్యవసర, నాణ్యమైన వైద్య సేవలను బలోపేతం చేసి పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను రాష్ట్రంలో నిర్మిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జే.పీ. నడ్డా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలి కావాల్సిందేనా?

- -రోడ్డుపై మట్టి,బురద పోసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు..
- -అదే బురదలో జారిపడి తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహనదారుడు!
- -వాహనం కింద పడిపోబోయిన మరో వ్యక్తి.. తృటిలో తప్పిన పెను ప్రమాదం




**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట :–అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యం కోసం చేపట్టాల్సింది పోయి.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని కోళ్లమెట్ట--మన్నేముత్తూరు రహదారిపై చోటుచేసుకున్న ఘటన దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. రహదారి పక్కన ఉన్న చెరువు కట్ట ప్రాంతంలో కాలువ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు.అక్కడి మట్టిని, బురదను తొలగించి రోడ్డుపైనే వేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే రహదారిపై పడిన బురదను తొలగించడంతో పాటు,వాహనదారులకు ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాల్సిన కనీస జాగ్రత్తలు కూడా తీసుకోలేదని తెలుస్తోంది.ఈ క్రమంలో అదే మార్గంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భాస్కర్ అనే వ్యక్తి రోడ్డుపై ఉన్న బురదను గమనించలేకపోవడంతో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పి జారిపడిపోయాడు.ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం.అంతేకాకుండా.ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి కూడా వాహనం కింద పడిపోయేంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పింది."కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమా?" పనులు చేయడం తప్పు కాదు.కానీ ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై మట్టి, బురదను ఇలా వదిలేయడం ఎంతవరకు సమంజసం?"పనులు జరుగుతున్న ప్రాంతంలో"రహదారిపై బురద లేకుండా చూడాల్సిన బాధ్యత ఎవరిది? వాహనదారులకు హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయలేదు?ప్రమాద ప్రాంతాన్ని బారికేడ్లతో ఎందుకు మూసివేయలేదు? రాత్రివేళ కనిపించేలా రిఫ్లెక్టర్లు,హెచ్చరిక లైట్లు ఎందుకు పెట్టలేదు?ప్రమాదం జరిగిన తర్వాత బాధ్యత ఎవరు తీసుకుంటారు?అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.ఒక వ్యక్తి బురదలో జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు.అదే సమయంలో వెనుక కూర్చున్న వ్యక్తి వాహనం కింద పడిపోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది?ఒక్క క్షణం ఆలస్యమైనా.. ఒక కుటుంబానికి తీరని విషాదం మిగిలి ఉండేది.ప్రమాదం జరిగాక స్పందించడం కాదు.ముందే నివారించాలి! కాంట్రాక్టర్లు పనులు చేపట్టే సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. రహదారిపై మట్టి లేదా బురద పడితే వెంటనే తొలగించడం, ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయడం, అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించడం వంటి చర్యలు తీసుకోవాలి.కానీ ఇక్కడ అవేమీ పట్టించుకోకుండా పనులు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రహదారిపై ఉన్న బురదను పూర్తిగా తొలగించడంతో పాటు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజల ప్రాణాల కంటే కాంట్రాక్టర్లకు పనులే ముఖ్యమా? ఒక ప్రాణం పోయిన తర్వాతే అధికారులు మేల్కొం టారా?ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి,బాధ్యులపై చర్యలు తీసుకుని ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నిబంధనలు పాటించాలి

- మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- డిజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- నిమజ్జన రూట్లు, వాహన వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలి: డీఎస్పీ చెంచుబాబు



**నాయుడుపేట– సూర్య వాస్తవం:** వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సూచించారు. శనివారం నాయుడుపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు పోలీసు శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

**మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**

వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు ఆన్‌లైన్ లేదా భౌతిక విధానంలో ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు. పోలీసుల పరిశీలన అనంతరం అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర మతాల ప్రజల మనోభావాలకు భంగం కలగకుండా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ప్రతిరోజూ రాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులు విధిగా కాపలాగా ఉండాలని డీఎస్పీ తెలిపారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు, మహిళలను వేధించడం వంటి చట్టవ్యతిరేక చర్యలు చోటుచేసుకోకుండా కమిటీ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. లౌడ్‌స్పీకర్లను రాత్రి 10 గంటలకల్లా నిలిపివేయాలని స్పష్టం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి వెళ్లే మార్గాలు, వినియోగించే వాహనాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ సూచించారు. నిమజ్జన రూట్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నిమజ్జనానికి వెళ్లే వారు సాయంత్రం 5 గంటలకల్లా సంబంధిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు మాత్రమే నిమజ్జనానికి అనుమతి ఉంటుందని వెల్లడించారు. రాత్రి సమయంలో సముద్రంలోకి వెళ్లి నిమజ్జనం చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. వినాయక మండపాల వద్ద, నిమజ్జన సమయంలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

డివిజన్ పరిధిలో సుమారు 80 మంది డీజే నిర్వాహకులను తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. నిమజ్జన ఊరేగింపుల్లో మద్యం సేవించి విగ్రహాల వాహనాలను నడిపే డ్రైవర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందని డీఎస్పీ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక చవితి వేడుకలను భక్తి, ఆనందోత్సాహాలతో నిర్వహించడంతో పాటు పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి శాంతిభద్రతలకు సహకరించాలని డీఎస్పీ చెంచుబాబు కోరారు.




# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఇదిగో..

## నవ్వులతో మొదలై థ్రిల్లింగ్ మలుపు!

తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్లలో విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది ఒకటి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నెం: 47 / AK 47) సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ వచ్చింది. తాజాగా విడుదలైన ఈ చిత్రం టీజర్, అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్ ఆరంభం నుంచి త్రివిక్రమ్ మార్క్ స్పష్టంగా కనిపించింది. సరికొత్త లుక్‌లో కనిపించిన వెంకటేశ్, తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో కట్టిపడేశారు. "డబ్బు సబ్బు లాంటిది రా, చేతులు కడుక్కోవడానికే పనికొస్తుంది", కుటుంబం అప్పుల లెక్కలు చెప్పే సన్నివేశాలు, వంటింట్లో జరిగే సంభాషణలు ప్రేక్షకుల పెదాలపై నవ్వులు పూయించాయి. మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను వినోదాత్మకంగా చూపిస్తూనే, కథలో కీలక మలుపును పరిచయం చేశారు. కుటుంబమంతా కలిసి 'శాఖ 47' అనే పేరున్న ఓ డ్యూప్లెక్స్ ఇంట్లోకి మారడంతో కథ మరో స్థాయికి వెళుతుంది. అంతా సంతోషంగా సాగుతున్న సమయంలో ఓ క్రైమ్ సంఘటన జరగడం, విలన్ ఎంట్రీతో టీజర్ ఒక్కసారిగా సీరియస్ టర్న్ తీసుకుంటుంది. దీంతో ఈ సినిమా కేవలం కుటుంబ కథ మాత్రమే కాదని, ఇందులో థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని స్పష్టమవుతోంది. కామెడీ, ఎమోషన్స్, సస్పెన్స్‌తో కూడిన ఒక సంపూర్ణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను త్రివిక్రమ్ సిద్ధం చేసినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నారా రోహిత్, దివ్యేందు శర్మ, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిశోర్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో భాగమయ్యారు. తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు అదనపు ఆకర్షణగా నిలిచింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విడుదలైన కొద్ది గంటల్లోనే విశేష స్పందన రాబట్టుకున్న ఈ టీజర్, సినిమాపై ఉన్న అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

# 'మహారాజా హాస్టల్' (ఆహా)మూవీ రివ్యూ!

హారర్ కామెడీ సినిమాలకు ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై లభించే ఆదరణ ఎక్కువ. అందునా మలయాళం నుంచి వచ్చే ఈ జోనర్ సినిమాల పట్ల మరింత ఆసక్తిని చూపుతుంటారు. అలా ఈ వారం ఓటీటీకి వచ్చిన సినిమాగా 'మహారాజా హాస్టల్' కనిపిస్తుంది. జూన్ 24వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఇప్పుడు 'ఆహా'లో అందుబాటులోకి వచ్చింది. అరవింద్ .. మిథున్ .. వర్కి .. ముగ్గురూ మంచి స్నేహితులు. ముగ్గురూ మిడిల్ క్లాస్ కుర్రాళ్లే. ఇంజనీరింగ్ కి రాగానే, అక్కడ అందమైన అమ్మాయిలు ఉంటారనే ఉద్దేశంతో పెద్ద కాలేజ్ లో చేరతారు. అయితే అక్కడ వాళ్లకి నిరాశే ఎదురవుతుంది. ఆ క్లాస్ లో అమ్మాయిలు పెద్దగా లేకపోవడంతో ముగ్గురూ డీలాపడిపోతారు. హాస్టల్ ఖర్చుల కోసం ఇంటి దగ్గర నుంచి వచ్చే డబ్బులు మిగుల్చుకుని, స్వేచ్ఛగా మందు కొట్టొచ్చని అనుకుంటారు. అందుకోసం ఎలాంటి వసతులు లేకపోయినా, ఒక పాతకాలం నాటి హాస్టల్లో చేరతారు. కాలేజ్ లో అరవింద్ కి 'దీపిక' అనే అమ్మాయి పరిచయమవుతుంది. అయితే ఆమెతో 'శంభూ' అనే మరో స్టూడెంట్ చాలా సన్నిహితంగా ఉంటూ ఉంటాడు. తనని గాయపరిచిన అరవింద్ టీమ్ పై కోపంతో అతను వాళ్లకి ఒక టాస్క్ ఇస్తాడు. అరవింద్ వాళ్లు అడవిలోకి వెళ్లి, అతను చెప్పిన చోటునున్న ఒక ఎర్ర క్లాత్ ను తీసుకురావలసి ఉంటుంది. ఆ అడవికి వెళ్లిన ముగ్గురూ భయంకరమైన ఆకారాన్ని చూసి, అక్కడి నుంచి పారిపోయి తిరిగొస్తారు.

అప్పటి నుంచి ఆ ఆకారం తమను ఫాలో అవుతూ ఉండటం గమనిస్తారు. ఇక హాస్టల్లో వార్డెన్ పేరుతో ఒక వ్యక్తి, అరవింద్ బ్యాచ్ ను టార్చర్ చేస్తుంటాడు. అతని గదిలో దుమ్ముపట్టిపోయిన అతని ఫొటో వారికి కనిపిస్తుంది. ఆ వ్యక్తి చనిపోయి చాలాకాలం అవుతోందనే విషయం అప్పుడు వాళ్లకు అర్థమవుతుంది. గతంలో ఆ హాస్టల్ ను రన్ చేసింది అతనేనని వాచ్ మెన్ ద్వారా తెలుసుకుంటారు. అక్కడి నుంచి బయటపడటానికి ప్రయత్నిస్తే, గేటు దగ్గరే అడవి నుంచి తరుముకొచ్చిన ఆకారం అడ్డుకుంటూ ఉంటుంది. అడవిలోని ఆ భయంకరమైన ఆకారం ఎవరిది? చనిపోయిన వ్యక్తి ఆత్మ హాస్టల్లోనే ఎందుకు ఉంటోంది. ఈ రెండింటికీ .. ఈ ముగ్గురు యువకులకు గల సంబంధం ఏమిటి? వాళ్లు ఎలాంటి పరిస్థితులను ఫేస్ చేయవలసి ఉంటుంది? అనేది కథ. ఇంజనీరింగ్ కాలేజ్ చేరిన ముగ్గురు మిడిల్ క్లాస్



కుర్రాళ్లు, డబ్బులు మిగుల్చుకోవడం కోసం ఒక పాతకాలం నాటి హాస్టల్ బిల్డింగ్ లో దిగుతారు. ఆ హాస్టల్లో ఉంటున్న ఆత్మ .. అడవి నుంచివారితో పాటు వచ్చిన ఒక మానవాతీత శక్తి వాళ్లను టార్చర్ చేస్తూ ఉంటాయి. అప్పుడు వాళ్లు ఏం చేస్తారు? ఆ గండం నుంచి ఎలా బయటపడతారు? అనేదే ఈ కథలోని ప్రధానమైన అంశం. అడవికి దగ్గరగా ఉన్న హాస్టల్ .. ఆ హాస్టల్లో దెయ్యం ఉండటం ..

అది రాత్రి వేళల్లో స్టూడెంట్స్ ను భయభ్రాంతులకు గురిచేయడం .. ఆ దెయ్యంబారి నుంచి వాళ్లు ఎలా బయటపడతారు? అనే కథతో గతంలో చాలానే సినిమాలు వచ్చాయి. అలాగే కొంతమంది కాలేజ్ కుర్రాళ్లు అడవిలోకి వెళ్లి అక్కడి మానవాతీత శక్తిని నిద్రలేపడం .. అప్పటి నుంచి తరుముతున్న ఆశక్తి నుంచి తప్పించుకోవడం నేపథ్యంలోను చాలానే కథలు వచ్చాయి. అలాంటి రెండు కథలను కలుపుతూ తెరకెక్కించిన సినిమా ఇది. ఇక హాస్టల్లో ఉన్న ఆత్మ ఎవరిది? ఎందుకు హాస్టల్లోనే తిరుగుతోంది? అడవిలో దాగిన ఆ శక్తి ఏమిటి? అంతకుముందు ఏం జరిగి ఉంటుంది? ఎందుకు అవి ఈ ముగ్గురినే టార్గెట్ చేస్తున్నాయి? అనేవి ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించే అంశాలుగా కనిపిస్తాయి. అవేమిటో తెలుసుకోవడం కోసం ఆడియన్స్, ఆ ముగ్గురు కుర్రాళ్లను ఫాలో అవుతూ ఉంటారు. అయితే అలా పరుగెత్తుతూ వెళ్లిన ఆడియన్స్ కి ఆయాసం వస్తుంది .. నిరాశ కలుగుతుంది అంతే.

ముగ్గురు కుర్రాళ్లు .. ఆకతాయి వేషాలు .. కాలేజ్ క్యాంపస్ గొడవలు .. హాస్టల్ అనుభవాలు .. ఇలా దర్శకుడు అసలు కథ దగ్గరికి తీసుకుని వెళ్లేసరికి సినిమాలో సగభాగం పూర్తవుతుంది. ఇక మిగతా సగంలో నైనా అసలు కథ ఏమైనా చెబుతాడేమోనని చూస్తే, అందుకు సంబంధించిన సన్నివేశాలను కూడా సాగదీస్తూ వెళ్లారు. హాస్టల్లో ఆత్మ వెనుక గల కథ .. అడవిలోని మానవాతీత శక్తి కథ కూడా చాలా పేలవంగా అనిపిస్తాయి. లవ్ .. కామెడీ .. ఎమోషన్ .. హారర్ ఈ నాలుగు అంశాలను కలుపుకుంటూ ఒక ఆసక్తికరమైన కథను తయారు చేయడంలో విఫలం కావడం కనిపిస్తుంది.

కథకు రెండు కళ్ల మాదిరిగా కనిపించే ఆత్మ పాత్రను .. మానవాతీత శక్తి పాత్రను డిజైన్ చేయడంలోను, చూపించడంలోను ఇదే పరిస్థితి. నటీనటుల నటన గురించి .. సాంకేతిక వర్గం పనితీరును గురించి మాట్లాడుకునే స్థాయిలో ఈ కంటెంట్ కనిపించదు. కొన్ని హారర్ కామెడీ సినిమాలు నవ్విస్తూనే భయపెడతాయి. మరికొన్ని హారర్ కామెడీ సినిమాలు నవ్వించకపోగా .. భయపెట్టకపోగా .. బాధపెడతాయి. ఆ రెండో కోవకి చెందిన సినిమా ఇది అని చెప్పచ్చు.



# బుమ్రాను ఎదుర్కొనేందుకు

## మా వద్ద వ్యూహాలు ఉన్నాయి: ఆఫ్ఘన్ కెప్టెన్ జద్రాన్

గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలు న్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం" అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. "ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది" అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. "గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం




ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగు పరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు. కాగా, రేపటి నుంచి టీమిండియా-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. తొలి మ్యాచ్ కు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా నిలుస్తోంది.







# పాకిస్థాన్‌పై క్లీన్‌స్వీప్..

## డబ్ల్యూటీసీ రేసులో భారత్‌కు చేరువైన ఇంగ్లండ్

పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్ చేసింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన చివరి టెస్టులో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో ఇంగ్లండ్ తన ఆరో స్థానాన్ని పటిష్ఠం చేసుకోవడమే కాకుండా, ఐదో స్థానంలో ఉన్న భారత్‌కు రేటింగ్ పరంగా మరింత చేరువైంది. మూడో టెస్టులో 130 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, జో రూట్, జోర్డాన్ కాక్స్ అర్ధశతకాలతో రాణించడంతో సునాయాసంగా విజయం సాధించింది. తమ సొంతగడ్డపై పాకిస్థాన్‌ను వైట్‌వాష్ చేయడం ఇంగ్లండ్‌కు ఇదే తొలిసారి కావడం విశేషం.

ఈ విజయంతో ఇంగ్లండ్ డబ్ల్యూటీసీ పాయింట్ల సంఖ్య 74కు పెరిగింది. 16 మ్యాచ్‌ల అనంతరం వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (పీసీటీ) 38.54 శాతానికి మెరుగుపడింది. గతంలో స్లో ఓవర్ రేట్ కారణంగా 14 పాయింట్ల కోతకు గురైన ఇంగ్లండ్, ఈ గెలుపుతో కాస్త ఊరట పొందింది. మరోవైపు, ఈ ఓటమితో పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారింది. ఇప్పటికే పట్టికలో అట్టడుగున తొమ్మిదో స్థానంలో ఉన్న ఆ జట్టు పీసీటీ 16.67 శాతం నుంచి 14.81 శాతానికి పడిపోయింది. పాకిస్థాన్‌పై కూడా స్లో ఓవర్ రేట్ కారణంగా 8 పాయింట్ల కోత పడింది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 80 పీసీటీతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, దక్షిణాఫ్రికా (75 పీసీటీ), న్యూజిలాండ్ (72.22 పీసీటీ) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా బంగ్లాదేశ్ 55.56 పీసీటీతో భారత్ కంటే ముందు నాలుగో స్థానంలో నిలిచింది. టీమిండియా 11 మ్యాచ్‌లలో 51.52 పీసీటీతో ఐదో స్థానంలో ఉంది. శ్రీలంక, వెస్టిండీస్ ఏడు, ఎనిమిది స్థానాల్లో ఉన్నాయి. వచ్చే ఏడాది జూన్ 9 నుంచి 13 వరకు లండన్‌లోని ఓవల్ మైదానంలో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు అర్హత సాధిస్తాయి.

# మహిళా క్రికెట్‌కు మరింత ప్రోత్సాహం అవసరం

## - ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



**కడప– సూర్య వాస్తవం:** దేశ వ్యాప్తంగా కొన్నేళ్లలో మహిళా క్రికెట్‌కు ఆదరణ, గుర్తింపు లభించడం అభినందనీయమని, అయితే మరింత ప్రోత్సాహం కూడా అవసరమని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అభిప్రాయపడ్డారు. కడప శివార్లలోని కే.ఎస్.ఆర్. ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన ఆర్.ఎక్స్.ఎస్ జెర్సీ లాంచ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్, యాంకర్ రాములమ్మ, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. మహిళల క్రికెట్‌కు దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్నా ఆరేడేళ్లుగా మాత్రమే మహిళా క్రికెట్‌కు గుర్తింపు లభిస్తోందని ఆమె అన్నారు. ఇంటి నుంచి మొదలుకొని పాఠశాల, కళాశాల, ఉద్యోగం వరకు ప్రతి రంగంలోనూ పురుషులకు కొంత ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితులు ఉన్నాయని, అయితే మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ తమ గొంతు వినిపించేలా, తమ ఉనికిని చాటుకునేలా ముందుకు సాగుతుండడం ఆనందంగా ఉందన్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు తమ ఆటలో చూపిస్తున్న కమిట్‌మెంట్, ప్యాషన్‌తో తాము పురుషులకు ఏమాత్రం తీసిపోమని నిరూపించడం గర్వంగా ఉందన్నారు. గతంలో మహిళా క్రికెట్ మ్యాచ్‌లను చూసేందుకు ప్రేక్షకులను స్టేడియాలకు రప్పించాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిందని చెప్పారు. మహిళా క్రికెట్‌కు వ్యూయర్‌షిప్ పెరగడంతో పాటు స్టేడియాలకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని, గతంలో "మెన్ ఇన్ బ్లూ" అని పిలిచినట్లే ఇప్పుడు "లేడీస్ ఇన్ బ్లూ" అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి రావడం అందరినీ సంతోషపరిచే విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా క్రికెట్‌లో అపారమైన ప్రతిభ ఉందని, ఇక్కడ ఉన్న యువ క్రీడాకారిణుల్లో కనిపిస్తున్న ప్యాషన్, కమిట్‌మెంట్ అభినందనీయమని డాక్టర్ శైలజ అన్నారు. అయితే ప్రతిభ ఉన్న యువ క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు కుటుంబం, సమాజం నుంచి మరింత మద్దతు అవసరమని ప్రకటించారు. మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న అమర్, రాజారెడ్డిని అభినందిస్తూ, మహిళా క్రీడాకారిణులను ముందుకు తీసుకెళ్లాలనే వారి ప్యాషన్ అభినందనీయమన్నారు. ముఖ్యంగా పురుషులు, కుటుంబ సభ్యులు అందించే మద్దతు మహిళా క్రీడాకారులు రాణించేందుకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. విజయం సాధించిన తర్వాత మాత్రమే క్రీడాకారిణులను అభినందించడం కాకుండా, వారు ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచే ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీచరణి వంటి క్రీడాకారిణుల విజయాలు మరింత మంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడల్లోకి వచ్చే అమ్మాయిలకు ఇంటి నుంచే కొన్నిసార్లు అనేక ప్రశ్నలు, అడ్డంకులు ఎదురవుతాయని, ఎండలో ఆడితే రంగు తగ్గిపోతుందని, భవిష్యత్తులో పెళ్లి విషయంలో ఇబ్బందులు వస్తాయనే మాటలు వినాల్సి రావడం దురదృష్టమన్నారు. అయినా వాటన్నింటినీ అధిగమించి క్రీడలపై ఉన్న ప్యాషన్‌తో ముందుకు సాగుతున్న క్రీడాకారిణులకు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు డాక్టర్ శైలజ తెలిపారు. "మహిళా సాధికారత అంటే కేవలం చదువు చెప్పించడం కాదు. ఒక అమ్మాయి తాను ఇష్టపడిన రంగంలో, తాను చేయాలనుకున్న పనిలో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించి, చివరి వరకు ఆమెకు వెన్నంటి ఉండటమే నిజమైన మహిళా సాధికారత" అని డా. శైలజ స్పష్టం చేశారు. లుపు గురించి మాత్రమే కాదని, ఓటమి ఎదురైనా మళ్లీ ప్రయత్నించడం, కిందపడినా తిరిగి లేచి ముందుకు సాగడం నేర్పుతాయన్నారు. క్రీడాకారిణుల పట్టుదలను ప్రతి అమ్మాయి స్ఫూర్తిగా తీసుకోవాలని, జీవితంలో ఎదురయ్యే ఓటములు, సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరింత మంది క్రీడాకారిణులు భవిష్యత్తులో భారత జాతీయ క్రికెట్ జట్టులో చోటు సంపాదించాలని డా. రాయపాటి శైలజ ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్న లక్ష్యానికి అనుగుణంగా మహిళా క్రీడలను ప్రోత్సహించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని అన్నారు. ఆర్.ఎక్స్.ఎస్ జట్టుకు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక చవితి వేడుకలకు పోలీసుల నిబంధనలు తప్పనిసరి

## -శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలి.. డీఎస్పీ కృష్ణమోహన్





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** వినాయక చవితి వేడుకలను ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ వినాయక మండపాల కమిటీ నిర్వాహకులకు సూచించారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు కమిటీ నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం వినాయక చవితి వేడుకల సందర్భంగా పట్టణ, రూరల్ ప్రాంతాల వినాయక మండపాల కమిటీ నిర్వా హకులతో డీఎస్పీ కృష్ణమోహన్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పండుగ అనంతరం మీ ప్రాంతాలాల్లో కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. మండపాల వద్ద ఎల్లప్పుడూ ఒకరు లేదా ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో భక్తి కార్యక్రమాలకు విరుద్ధంగా ఉండే పాటలు, అసభ్యకరమైన కార్యక్ర మాలకు తావివ్వకూడదని సూచించారు. డీజేలు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం రోజున కమిటీ నిర్వాహకులు ఎక్కడికి వెళ్తున్నారు, ఎంతమంది పాల్గొంటున్నారు తదితర పూర్తి వివరాలను ముందుగానే పోలీసులకు అందజేయాలని డీఎస్పీ సూచించారు. నిమజ్జనం సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇష్టానుసారంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలకు గురికావద్దని హెచ్చరించారు. క్రాకర్స్ కాల్చే సమయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. వినాయక చవితి వేడుకలు భక్తి, ఆనందం, సామరస్యంతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ కృష్ణమోహన్ కోరారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ వెంకట చలపతి, ట్రాఫిక్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐలు 1, 2, ట్రాఫిక్ ఎస్ఐలు విష్ణువర్ధన్, అబ్దుల్ జహీర్, సుధాకర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, రాయచోటి పట్టణ, రూరల్ ప్రాంతాల వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.




# నాయుడుపేటలో నేడు ప్రజాదర్బార్..

## - దొరవారిసత్రం టీడీపీ మండల అధ్యక్షులు.. వేమసాని

**దొరవారిసత్రం - సూర్య వాస్తవం:** దొరవారిసత్రం మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులకు,తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు పార్టీయే ప్రాణంగా భావించే తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్య సమావేశం.తేది: 13.09.2026 ( ఆదివారం) ఉదయం 10:30 గంటలకు నాయుడుపేట అమర గార్డెన్ నందుగల టీడీపీ పార్టీ కార్యాలయం (ఎమ్మెల్యే నివాసం )లో ప్రజాదర్బార్ మరియు నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల విడుదల అంశం పై సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్.నెలవల విజయశ్రీ మరియు సూళ్లూరు పేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్,మాజీ ఎంపీ అండ్ మాజీ ఎమ్మెల్యే శ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించబడును. కావున ఈ సమావేశానికి క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు,బూత్ కన్వీనర్స్, గ్రామ పార్టీ నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ హోదాలలో ఉన్న నాయకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా దొరవారిసత్రం మండల టిడిపి అధ్యక్షులు వేమసాని శ్రీనివాస నాయుడు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు శనివారం తెలిపారు. వీరితోపాటు పల్లంపర్తి మనోహర్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, దొరవారిసత్రం మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సంచి విజయకుమార్ తదితరులు ఉన్నారు.



# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

## - మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ప్రజలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, కడప వారి ఆధ్వర్యంలో శనివారం మదనపల్లె పట్టణంలోని రెడ్డప్ప నాయుడు కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.

"మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం."

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. సహజసిద్ధమైన రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. వినాయక చవితి సందర్భంగా రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణహిత పద్ధతుల్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సుధా,అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా బెస్త విభాగం అధ్యక్షుడిగా కందుకూరు సోమయ్య



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** సెప్టెంబర్ 12 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విడుదల చేసిన నూతన కమిటీ నియామకాల్లో బ్రహ్మంగారిమఠానికి చెందిన కందుకూరు సోమయ్యను వైఎస్సార్‌సీపీ బెస్త విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా తనకు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డికి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డికి, అలాగే బ్రహ్మంగారిమఠం మండల వైఎస్సార్‌సీపీ నాయకులకు కందుకూరు సోమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బెస్త సంఘం అభివృద్ధికి, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# వైసీపీ అనుబంధ విభాగాల సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ

## - ఎంపీపీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని ఎంపీపీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరబల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, మండలంలోని వైఎస్సార్సీపీ వివిధ అనుబంధ విభాగాలకు చెందిన సభ్యులకు ఆయన పార్టీ అధికారిక గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో అనుబంధ విభాగాల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పునాది రాళ్ళలా నిలవాలని, గుర్తింపు కార్డులు పొందిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కుళాయి రెడ్డి , పార్టీ యువ నాయకులు గాలివీటి మదన్ రెడ్డి మండల కన్వీనర్ మణి రాజు , వైఎస్సార్సీపీ నాయకులు వీరానాగిరెడ్డి , సీతారామ రాజు వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140

## తోపుదుర్తి భాస్కరరెడ్డి వర్ధంతిలో పాల్గొన్న పెమ్మకచెన్నకేశవరెడ్డి



**పామిడి – సూర్య వాస్తవం :** మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ తోపుదుర్తి కవిత భర్త వైసిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ తోపుదుర్తి భాస్కరరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా తోపుదుర్తి గ్రామంలోని భాస్కరరెడ్డి తోటలో గల ఆయన ఘాట్ వద్ద తోపుదుర్తి కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి నివాళు లర్పించారు. తధనంతరం మాజీ మంత్రి జెసి దివాకరరెడ్డి,వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, కె.వి రమణ, తదితర జిల్లా వైసీపీ నాయకులతో కలిశారు. ఈయనతో పాటు వైసిపి పామిడి పట్టణ కన్వీనర్ ఈశ్వరరెడ్డి మీసాల రామచంద్రయ్య, మహేష్ రెడ్డి, సాయి, అగ్రహారం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల భవనంలో సర్వ సభ్య సమావేశం




**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలోసెక్రెటరీ రామ్ మోహన్,అసోసియేట్ ప్రెసి డెంట్ స్వర్ణాంబా ఆధ్వర్యం లోసమావేశంనిర్వహించారు.ఈ సమావేశంలో డి.ఏ లు గురించి నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండు డి.ఏ లు ఇచ్చినందుకు పెన్షనర్స్ హర్షం వ్యక్తం చేశారు.మరి యు ఐఆర్ కూడా ప్రకటించి ఉంటే బాగుండేది అని పెన్ష నర్స్ అన్నారు.అలాగె గుం తకల్ నుండి నారాయణ చారటబుల్ ట్రస్ట్ వారు వ చ్చి కమిటీ సభ్యులు ని ఎ న్నుకున్నారు.మరియు క ర్నూల్ నుంచి విశ్వభారతి సూపర్ స్పెషాలిటీ కంటి హా స్పిటల్ వారు వచ్చి కొంత మందికి చెక్ ప్ చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాం మోహన్,అసోసియేట్ ప్రెసి డెంట్ స్వర్ణాంబ,వైస్ ప్రెసి డెంట్ షైక్షా వళి,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,వెంక టేష్,లక్ష్మి నారాయణ రెడ్డి, పెన్షనర్స్ సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.

## 30 వినాయక మండపాలకు చందాలు అందజేసిన నిసార్ యాసిన్



**కదిరి– సూర్య వాస్తవం :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలకు సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌వైఎస్‌పిఎన్ ఫౌండర్ బీ.నిసార్ యాసిన్ అండగా నిలిచారు. మండపాల నిర్వాహకులకు స్వయంగా చందాలను అందజేశారు. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాటు చేస్తున్న సుమారు 30 వినాయక మండపాలకు చందాలు అందజేశారు. ఈ సందర్భంగా నిసార్ యాసిన్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సేవతో పాటు మత సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు నిసార్ యాసిన్ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన సేవా భావాన్ని అభినందించారు.

## చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి...!

**- అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండండి:**

**- అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే భరోసా**

**అనంతపురం – సూర్య వాస్తవం :** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుబ్బ చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డితో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరా మర్శించారు.చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.



# పలు చోరీ కేసులలో ముద్దాయిని అరెస్ట్

**- 12.5 లక్షల విలువ చేసే దొంగసొత్తు స్వాధీనం**



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి అనంతపురం జిల్లా ఎస్పీ ఆ దేశాల మేరకు,గుంతకల్లు మున్సిపా లిటీ ఎస్డిపిఓ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్య ములో గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్‌సెపక్టర్, ఎం.రామారావు, ఎస్సై కె.సురేష్, ఎస్సై డి.అమీర్ ఖాన్ మరియు వా రి సిబ్బంది కలసి ఈ దినం అనగా 12.09.2026 వతేదీ మధ్యాహ్నం 03:30 గంటలకు గుత్తి టౌన్,గుత్తి ఆర్ఎస్,రైల్వే క్వార్టర్స్ లోని,వాటర్ ట్యాంక్ వద్ద పట్టుకొని అతనిని అరె స్టు చేసి అతని నుండి 6 తులాలు బంగారు ఆభరణాలు మరియు 3, 45,600/-నగదును స్వాధీనం చే సుకోవడమైంది. అరెస్టు కాబడిన ముద్దాయి నల్లబోతుల వాసు,వయ సు 24 సం.తండ్రి పేరు లేట్ శ్రీనివా సులు,కులం ఎరుకల,ముత్యాలమ్మ కాలనీ,రాజీవ్ కాలనీ,అనంతపుర ము టౌన్,ప్రస్తుతం మున్సిపల్ కాల నీ, సత్య నారాయణపేట ఎదురుగా, గుంతకల్లు టౌన్, సత్యనారాయణ పే ట ఎదురుగా,మున్సిపల్ కాలనీ నం దు నివాసం వుండే నల్లబోతుల వా సు,వయసు 24 సం.,తండ్రి పేరు లే ట్ నివాసులు అను అతను రాత్రి స మయంలో తాళం వేసిన ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్నందు న అతని గురించి రాబడిన ఖచ్చిత మైన సమాచారం మేరకు ఈ దినం అనగా 12.09.2026 వ తేదీ మ ధ్యాహ్నం 03:30గంటలకు గుత్తి టౌ న్,గుత్తి ఆర్ఎస్, రైల్వే క్వార్టర్స్ లో ని,వాటర్ ట్యాంక్ వద్ద పట్టుకొని అ తనిని అరెస్టు చేసి అతని నుండి 6 తులాలు బంగారు ఆభరణాలు, 3,45,600 నగదును స్వా ధీనం చేసుకోవడమైంది. ఇతని పై గ తంలో అనంతపురం, గుంతకల్లు కసాపురం పోలీస్ స్టేషన్‌లలో మొత్తం 06 కేసులు వుండి, అందులో జైలుకు కూడా పోయి వచ్చాడు.

## ఆస్తి తగాదాలతో ఇద్దరు పిల్లలతో చెరువులో దూకేందుకు యత్నం...!

**- సకాలంలో స్పందించి ముగ్గురి ప్రాణాలు కాపాడిన శింగనమల పోలీసులు**

**- ముగ్గురినీ సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చిన పోలీసు సిబ్బంది - కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగింత**



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలతో మనస్తాపానికి గురైన ఓ మహిళ తన ఇద్దరు చిన్నారులతో కలిసి చెరువులో దూకేందుకు యత్నించిన ఘటన శింగనమలలో చోటుచేసుకుంది. స్థానికులు సమాచారమివ్వడంతో పోలీసులు సకాలంలో స్పందించి ముగ్గురినీ సురక్షితంగా కాపాడారు. ముచ్చుకోట గ్రామానికి చెందిన మహిళ కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఇద్దరు పిల్లలతో కలిసి శింగనమల చెరువు వద్దకు చేరుకుంది. చెరువులోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న శింగనమల సీఐ రాగిరి రామయ్య ఆదేశాలతో ఎస్సై ప్రసాద్, ఏఎస్ఐ అశోక్, హెచ్‌సీ జింకల బాష, పీసీ సంపత్ తదితరులు వెంటనే చెరువు వద్దకు చేరుకున్నారు. మహిళతో పాటు ఇద్దరు పిల్లలను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చారు. అనంతరం వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి భోజన వసతి కల్పించారు. ఎస్సై ప్రసాద్ వారికి మనోధైర్యం కల్పిస్తూ కుటుంబ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రాణాలకు హాని చేసుకోవడం పరిష్కారం కాదని కౌన్సిలింగ్ ఇచ్చారు. కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలోనూ కౌన్సిలింగ్ నిర్వహించి, ముగ్గురినీ సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించి ముగ్గురి ప్రాణాలను కాపాడిన శింగనమల పోలీసుల చర్యను స్థానికులు, గ్రామస్తులు అభినందించారు.

## వినాయక నిమజ్జనానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు..



**రాయదుర్గం– సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలో వినాయక నిమజ్జనానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఎక్కడ స్థలం అనుకూలంగా ఉంటుందనే అంశంపై మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ సూర్యప్రతాప్‌తో అర్బన్ సీఐ దేవానంద్ మరియు వివిధ శాఖల అధికారులు కలిసి పట్టణ పరిసరాల్లో ఆరు ప్రాంతాలను పరిశీలించారు. అందులో భాగంగా నాన్ చెరువు ప్రాంతాన్ని నిమజ్జనానికి అనుకూలంగా గుర్తించారు. అక్కడ పెద్ద దీర్ఘచతురస్రాకారంలో కుంట తరహాలో గొయ్యిని ఏర్పాటు చేసి, ట్యాంకర్ల ద్వారా నీటిని నింపి నిమజ్జన ఏర్పాట్లను ప్రారంభించారు.ఐదు అడుగుల లోపు ఉన్న వినాయక విగ్రహాలు, చిన్న విగ్రహాలను ఈ ప్రాంతంలోనే నిమజ్జనం చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే మార్కెట్ యార్డ్ సమీపం లో ఉన్న కుంట లో కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్కడ బారికేడ్లు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.అదేవిధంగా పెద్ద వినాయక విగ్రహాలను కనేకల్ హెచ్ఎల్‌సీ కాలువలో నిమజ్జనం చేసే విధంగా కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** అత్యవసర పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు, ఖరీదైన వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం నాడు 34 మంది లబ్ధిదారులకు రూ.16.48 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 565 మందికి రూ.3.50 కోట్ల మేర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. పలువురు పేదలు వైద్య ఖర్చుల కోసం అప్పులు చేసి కర్ణాటక తదితర ప్రాంతాలకు వెళ్లి మెరుగైన వైద్యం పొందుతున్నారని, అలాంటి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం ఎంతో ఊరటనిస్తోందన్నారు. సహాయం పొందిన కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాయదుర్గం నియోజకవర్గంలోని మరింత మంది పేదలకు పెద్ద ఎత్తున వైద్య సహాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండక పార్టీ అధ్యక్షులు వన్నారెడ్డి, మోహన్ రెడ్డి, మల్లెన్న, క్లస్టర్ ఇంచార్జి తలారి గంగాధర్, సుదర్శన్,గోపాల్ రెడ్డి, బుదురు తిప్పేస్వమి,ధనర్జున తదితరులు పాల్గొన్నారు.

## పుల్లక్కకు అశ్రునివాళ్లు అర్పించిన నాయకులు



**గార్లదిన్నె– సూర్య వాస్తవం :** గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా ఎంతోకాలం సేవలందించిన పుల్లక్క గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని శనివారం ఆమె మృతి చెందడం జరిగిందని, ఇది ఎంతో బాధాకరమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రజల ఆరోగ్యం కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, సింహాసేన ఎగువపల్లి సింహ మరియు వైయస్సార్సీపి గ్రామ నాయకులు తాటికొండ జగన్,తాటికొండదేవ, తదితర నాయకులు పుల్లక్క మృతదేహానికి పూలమాలలు వేసి అశ్రునివారాలు అర్పించారు. ఆమె బాటలోనే ప్రస్తుతం వారి కోడలు కూడా పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలు కొనసాగించడం గర్వించదగ్గ విషయం. పుల్లక్క మరణం వారి కుటుంబానికే కాకుండా, మన కల్లూరు గ్రామ పంచాయితీకి కూడా తీరని లోటు. భగవంతుడు ఆమెఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**బెళుగుప్ప –సూర్య వాస్తవం:** కాలువపల్లి తండాకు చెందిన ఆర్. వెంకటేష్ నాయక్ (35) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. వెంకటేష్ నాయక్ గత మూడేళ్లుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అనారోగ్య సమస్యతో తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు అతని భార్య అనిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు బెళుగుప్ప పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కె. వన్నూరుస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.